జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 7 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 8



## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్



**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 6, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను

మిగతా 2 లో...

# నేలకొరిగిన... ఎర్రమందారం





2 లో...

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు బొల్లోజు అయోధ్య చారి బుధవారం ఉదయం సూర్యాపేట నుండి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో ప్రమాదానికి గురై దుర్మరణం చెందడంతో ఓ ఎర్రమందారం నేల కొరిగింది. అయోధ్య చారి మరణ వార్త నియోజకవర్గ వ్యాప్తంగా వ్యాపించడంతో ప్రజలు దుఃఖ సాగరంలో మునిగిపోయి విషాద ఛాయలు అలుముకున్నాయి. మణుగూరు పట్టణంలో సంతాప సూచికగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛంద బంద్ కు పిలుపునిచ్చారు.**

◆ మణుగూరు, ప్రజాజ్యోతి

- రాజులను ఎదురొడ్డి పేదలకు భూ పంపిణీ చేసిన అయోధ్య....
- కష్టకాలంలో కమ్యూనిస్టు పార్టీని కాపాడుకున్న యోధుడు
- అయోధ్య మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు
- శోకసంద్రంలో భద్రాద్రి జిల్లా ప్రజలు
- వివిధ రాజకీయ పార్టీ నాయకుల సంతాపం

## తొమ్మిదిమంది మావోయిస్టులు లొంగుబాటు



- **లొంగిపోయిన 6 గురు మావోయిస్టుల పై 24లక్షల రివార్డ్**

**చర్ల , ఆగష్టు 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ లో 9 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బీజాపూర్ లో ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం నక్సల్ నిర్మూలన కోసం జిల్లాలో నిర్వహిస్తున్న నక్సల్ వ్యతిరేక ప్రచారం కింద, డి ఆర్ జి , జిల్లా దళం, ఎస్ టి ఎఫ్ , కోబ్రా , సి ఆర్ పీ ఎఫ్ దళాలు సంయుక్తంగా

మిగతా 2 లో...





- హామీలకే పరిమి తవుతున్న పథకం
- జిల్లాలో ఆచరణకు నోచుకోని వైనం
- మధ్యాహ్న భోజనం కోసం ఆశగా ఎదు రుచూస్తున్న విద్యార్థులు

# ఇంటర్‌లో... మధ్యాహ్న భోజనం మిథ్యేనా..?

**భద్రాచలం, ఆగస్టు 6, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కళాశాల్లోనూ అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కారు ప్రకటించింది. గత ప్రభుత్వ హయాంలోనూ అప్పటి సీఎం కేసీఆర్ సైతం కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని వాగ్దానం చేసినా అమలు కాలేదు. ప్రభుత్వం, పాలకులు మారిన నేపథ్యంలో పథకం ఆచరణలోకి వస్తుందని ఆశపడిన ఇంటర్ విద్యార్థుల

మిగతా 6 లో...

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

(మొదటి పేజీ తరువాయి...)

ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువ లేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదిమంది మావోయిస్టులు లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి...)

చేస్తున్న ప్రయత్నాల కారణంగా ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న పునరావాసం లొంగుబాటు విధానంతో పాటు ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న నియ్యద్ నెల్లా నార్ యోజన కార్యక్రమం వలన కంపెనీ నెం ఒకటి కి చెందిన ఒక సభ్యుడు, ప్లాటూన్ నెం. 12 చెందిన ఏ సి ఏం ఒకరు , మాడ్ డివిజన్ కింద ప్లాటూన్ నెం. 13 ఏ సి ఏం ఒకరు , సౌత్ బస్తర్ డివిజన్ టెక్నికల్ టీమ్ సభ్యుడు ఒకరు , చిన్నపల్లి కింద డి జి యెన్ (ధమ్తారి-గరియాబంద్-నువాపాడ్) డివిజన్ ఏరియా కమిటీ పార్టీ సభ్యుడు ఒకరు , ఏరియా కమిటీ పార్టీ సభ్యులు ఇద్దరు , యూఏ ఈ కె ఏం ఎస్ సభ్యుడు ఒకరు , భూమ్కల్ మిలిషియా కమాండర్ ఒకరు మొత్తం 09 మంది మావోయిస్టులు బుధవారం దంతేవాడ రేంజ్ డిప్యూటీ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కమాలోచన్ కశ్యప్ సమక్షంలో పోలీసుల ముందు లొంగిపోయారు.లొంగిపోయిన మావోయిస్టు లపై 24 లక్షల రివార్డ్ ఉన్నది బీజాపూర్ సీఆర్పీఎఫ్ సెక్టార్ ఇన్స్పెక్టర్ జనరల్ బీజాపూర్ బీజాపూర్, పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్, 199 బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఆనంద్ కుమార్, 85 బెటాలియన్ సీఆర్పీఎఫ్ సునీల్ కుమార్ రాహి, కమాండెంట్ 201 అమిత్ కుమార్, కమాండెంట్ 202 కోబ్రా అమిత్ కుమార్, కమాండెంట్ 210 కోబ్రా అశోక్ కుమార్, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ బీజాపూర్ రవీంద్ర కుమార్ మీనా, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ చంద్రకాంత్ గోవర్ణ, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఉలాండన్ యార్క్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఘనశ్యామ్ కామ్దే, సబ్-డివిజనల్ ఆఫీసర్ ఆఫ్ పోలీస్ తిలేశ్వర్ యాదవ్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డీఆర్ జీ శ్రీ వినీత్ సాహు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నక్సల్ ఓప్స్ సుదీప్ సర్కార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బస్తర్ ఫైటర్ చంద్రహాస్ ముందు లొంగిపోయారు.

**లొంగిపోయిన మావోయిస్టులు:** బక్సు ఓయం ఎనిమిది లక్షల రివార్డు, బుద్రం పోతం 5 లక్షల రివార్డు, హిద్మ అలియాస్ హిరియా ఐదు లక్షల రివార్డు, తొగ్గీ రెండు లక్షల రివార్డు, రోషన్ కరమ్ రెండు లక్షల రివార్డు ,మంగలో పోడియం రెండు లక్షల రివార్డు, కమలు హేమ్లు ,బుద్రం హేమల, పాండ్ర పూనెం. లొంగిపోయిన మావోయిస్టుల అందరికీ ఛత్తీస్గఢ్ ప్రభుత్వం యొక్క పునరావాస విధానం కింద ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు చొప్పున చెక్కులను అందజేయడం జరిగినది. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ, జనవరి 1, 2025 నుండి 277 మంది మావోయిస్టులు లొంగిపోయారని. అదే సమయంలో, 310 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా, 131 మంది మావోయిస్టులు మృతి చెందారని అన్నారు. 2024 నుండి మొత్తం 1013 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. అదే సమయంలో, ఈ కాలంలో 466 మంది లొంగిపోయారు. ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం, భద్రతా దళాలు మరియు ప్రజా సహకారంతో నిర్వహిస్తున్న ప్రచారానికి ఇది పెద్ద విజయమని ఆయన అన్నారు. మిగిలిన నక్సలైట్లకు ఎస్పీ విజ్ఞప్తి చేస్తు మావోయిస్టులందరూ తప్పుదారి పట్టించే భావజాలాన్ని విడిచిపెట్టి, ప్రభుత్వ లొంగుబాటు విధానాన్ని సద్వినియోగం చేసుకుని, సమాజంలోని జన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుండి పునరావాసం, ఉపాధి, విద్య, భద్రత వంటి అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.

# నేలకొరిగిన ఎర్రమందారం



**మణుగూరు ఆగస్టు 06, (ప్రజాజ్యోతి)** : సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు బొల్లోజు అయోధ్య చారి బుధవారం ఉదయం సూర్యాపేట నుండి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో ప్రమాదానికి గురై దుర్మరణం చెందడంతో ఓ ఎర్రమందారం నేల కొరిగింది. అయోధ్య చారి మరణ వార్త నియోజకవర్గ వ్యాప్తంగా వ్యాపించడంతో ప్రజలు దుఃఖ సాగరంలో మునిగిపోయి విషాద ఛాయలు అలుముకున్నాయి. మణుగూరు పట్టణంలో సంతాప సూచికగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛంద బంద్ కు పిలుపునిచ్చారు.

### కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో చురుకైన పాత్ర....

అయోధ్య చారి రామనుజవరం గ్రామానికి చెందినవాడు. వీర తెలంగాణ విప్లవ పోరాట గడ్డ నల్లగొండ జిల్లా నుండి ఈ ప్రాంతానికి వలస వచ్చారు. ఐదు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారు. భూ పోరాటాలు నిర్వహించి భూములు పేదలకు పంచారు. 18వ ఏట నుండి కమ్యూనిస్టు పార్టీ భావజాలాలు కలిగి పార్టీలో సభ్యుడుగా ప్రస్థానం ప్రారంభించి అనేక ఉద్యమాలు నిర్వహించారు. వృత్తిరీత్యా వడ్రంగి పని చేస్తూ అనంతరం ట్రాక్టర్ డ్రైవర్ గా రాణిస్తూనే కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించారు.

### ఉద్యమాలకు ఊపిరి పోశాడు....

తమ రాజకీయ గురువు అయిన పాకాలపాటి వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి) అనుచరుడుగా పినపాక నియోజకవర్గంలో ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోశాడు. పామరుడైనప్పటికీ గ్రామస్థాయి నుండి మండల కార్యదర్శి, నియోజకవర్గ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు. అకుంఠిత దీక్షతో క్రమశిక్షణ కలిగి అంచలంచెలుగా ఎదిగారు. మణుగూరు జడ్పిటిసిగా గెలుపొంది ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులుగా పని చేశారు. ఈ ప్రాంతంలో ప్రతి పల్లె ప్రతి గ్రామంలో అయోధ్య అభిమానులు ఎందరో ఉన్నారు. ఆయన మరణ వార్త ఈ ప్రాంత ప్రజలలో తీవ్ర విషాదాన్ని నింపింది. అయోధ్య చారి లేని లోటు ఎవరు తీర్చలేరని పలువురు రాజకీయ పార్టీ నాయకులు కొనియాడారు.

### నేలకొరిగిన వామపక్ష గళం....

పీడిత తాడిత అణగారిన వర్గాల వైపు నిలబడి గొంతెత్తిన వామపక్ష గళం నేల కొరిగిన అరుణతార మూగబోయింది. నమ్మిన సిద్ధాంతాన్ని వీడకుండా పేద ప్రజల శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అర్పించిన కామ్రేడ్ బొల్లోజు అయోధ్య. ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచిపోయి కమ్యూనిస్టు పార్టీ కోసం పాటుపడ్డ గొప్ప నాయకుడు అయోధ్య. బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు చేసిన మహానేత, తను నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగధనుడు. కార్మిక, కర్షక, పేద ప్రజల కోసం ఎనలేనిh పోరాటాలు చేసి విజయాలు సాధించి ప్రజల హృదయాలను గెలుచుకున్న యోధుడు. సిద్ధాంతానికి కట్టుబడి రాజకీయాల్లో మకుటం లేని రారాజుగా కమ్యూనిస్టుల వేగుచుక్కగా పేరుందిన మహానేత అయోధ్య. మణుగూరు మండలం రామానుజవరం గ్రామపంచాయతీ పరిధిలో రాజులకి భూస్వాములకి ఎదురొడ్డి భూస్వాముల దగ్గర ఉన్నu భూములను పోరాడి సాధించి పేద ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర అయోధ్యది. ఎన్ని కష్టాలు వచ్చినా భారత కమ్యూనిస్టు పార్టీని వదలకుండా వివిధ పార్టీల నుండి పదవుల ఆఫర్లు వచ్చినా వాటిని తృణప్రాయంగా వదిలేసి పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి మణుగూరు ప్రాంతంలో ఉమ్మడి బూర్గంపాడు నియోజకవర్గం, ప్రస్తుత పినపాక నియోజకవర్గం వివిధ మండలాల్లో గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీ అంటే అయోధ్య, అయోధ్య అంటే కమ్యూనిస్టు పార్టీ అనే చందంగా ఈ ప్రాంతంలో అత్యంత సీనియర్ నాయకుడిగా పేరొందిన మహా నాయకుడు అయోధ్య. ఎర్ర జెండాకు నిలువెత్తు నిదర్శనం అలుపెరగని పోరాట యోధుడు ఎర్ర పూలవనంలో పూసిన మందార పువ్వు అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసిన ఓ విప్లవ కెరటం. అయోధ్య మాటలు అణగారిన వర్గాలను వెన్ను తట్టి లేపేవిగా ఉండేది.

### మరో రాజకీయ శిఖరం నేల కొరిగింది....

భారత కమ్యూనిస్టు ఉద్యమంలో మరో రాజకీయ శిఖరం నేల కొరిగింది. ఐదు దశాబ్దాల పాటు ఎర్రజెండా నీడలో పయనించిన కామ్రేడ్ బొల్లోజు అయోధ్య విశ్రమించారు. బుధవారం తెల్లవారు జామున సూర్యపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పినపాక నియోజకవర్గంలో ప్రజా పోరాటాల సారథిగా, ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పోరాటాలకు, ఉద్యమాలకు ఆయన ఒక చిరునామా. కమ్యూనిస్టు విలువలకు, త్యాగానికీ, ఆదర్శాలకు, నిబద్ధతకూ నిలువెత్తు నిదర్శనం. ఆయన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. మచ్చలేని మహా నాయకుడు. విప్లవోద్యమమే ఊపిరిగా శ్వాసించి, జీవితమంతా ప్రజల కోసమే పరితపించి జనం మదిలో ప్రజా ఉద్యమ ధ్రువతారగా నిలిచి వెలిగారు.

### అలుపెరుగని విప్లవసూరీడు.

...

78 ఏళ్ళ జీవన గమనంలో జనమే తప్ప వ్యక్తిగతం లేని అలుపెరుగని విప్లవసూరీడాయన, నేటి రాజకీయ చదరంగంలో పదవుల కోసం అనేక రాజకీయ పార్టీలు మారుతూ స్వార్ధ రాజకీయాలు రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో జీవితాంతం నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చనిపోయే వరకూ కమ్యూనిస్టు యోధుడిగా కామ్రేడ్ అయోధ్య నిలిచారు. తన రాజకీయ పయనంలో ఎన్నెన్నో అణిచివేతలు, నిర్బంధాలకు గురైనా, గుండె నిబ్బరంతో తాను పట్టుకున్న ఎర్రజెండాను సమ్మున్నతంగా నిలబెట్టిన ధీశాలి. పినపాక నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తను అండగా నిలిచారు. పేదలకు భూములను పంచడంలో విశిష్ట పోరాటాలు నిర్వహించారు. నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐనిh బలోపేతం చేయటంలో కీలక పాత్ర పోషించారు. దశాబ్దాలకు పైగా ప్రజా పోరాట ఉద్యమాల్లో పీడిత జననేతగా వెలుగొందారు. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తనదైన ముద్రతో ముక్కుసూటిగా అజాత శత్రువుగా, ప్రజా సమస్యలపై గళం వినిపించే నాయకుడిగా పేరొందారు. అపార రాజకీయ అనుభవంతో పినపాక నియోజకవర్గంలో రాజకీయాలను శాసించారు. కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించడంలోను, పార్టీని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. రాజకీయాలలో సుదీర్ఘ కాలం పాటు పని చేసి తన రాజకీయ చతురతతో ప్రత్యర్థులని మట్టి కరిపించారు. కమ్యూనిస్టు రాజకీయాలలో భీష్మునిగా నిలిచారు. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా, క్రమ శిక్షణకు మారుపేరుగా ఎదిగారు. పేదలకు భూ పంపిణీ చేయడంతో పాటు అనేక ఉద్యమాల్లో ఆయన చురుగ్గా వ్యవహరించారు. అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణంతో ఏజెన్సీ ప్రజలు పోరాటల సారధి అండను కోల్పోయారు. అయోధ్య మరణ వార్తతో మణుగూరు ప్రాంతంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

### వివిధ పార్టీ నాయకుల సంతాపం....

కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు శోకసంద్రంలో మునిగారు. వివిధ పార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు. ఎర్రజెండా ముద్దుబిడ్డగా, కమ్యూనిస్టు ఉద్యమ దివీటిగా నిలిచి, నింగికెగసిన కామ్రేడ్ బొల్లోజు అయోధ్య చారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ విప్లవ జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు. అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మహా నాయకుడు అయోధ్య. అణగారిన ప్రజల ఉద్యమాలకు కార్మిక, కర్షక పోరాటాలకు ముఖచిత్రంగా ఉండే ఓ గొప్ప యోధుడు, నికార్సైన కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ అయోధ్య 50 ఏళ్లుగా పినపాక నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద, కష్టమొచ్చిన నేనున్నానంటూ ముందు నిలిచే ధీశాలి అయోధ్య. ప్రజా ఉద్యమాల కాలంలో ప్రభుత్వపరంగా ఎన్ని నిర్బంధాలు ఉన్నా నమ్మిన సిద్ధాంతం కోసం వెన్ను చూపని మహా నాయకుడు. అవినీతికి తావు లేకుండా ప్రజా ఉద్యమాలను నడిపించిన అలుపెరుగని పోరాట యోధుడు కామ్రేడ్ అయోధ్య. పేదలకు పెద్దదిక్కుగా అర్థ శతాబ్ద కాలం అవిశ్రాంతంగా ప్రజల కోసం కష్టజీవుల కోసం పరితపించి చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పనిచేసిన మహానాయకుడు కామ్రేడ్ అయోధ్య.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలపై కఠినంగా వ్యవహరిస్తాం.!
- ఆన్లైన్ గేమ్లు జోలికి వెళ్లకండి
- వాహనాలకు పత్రాలు తప్పనిసరి
- గుట్కాలు, పాన్ మసాలాపై యువతకు అవగాహన
- గుడుంబా నిర్మూలనకు గ్రామస్తులు సహ కరించాలి
- ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను





**టేకులపల్లి,ఆగష్టు06,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు టేకులపల్లి సిఐ ఆధ్వర్యంలో బుధవారం 8గంటల సమయంలో మండల కేంద్రంలోని మూడ్ తండా, లచ్చ తండ, సింగ్యా తండా లో కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్ ) ని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు డిఎస్పి చంద్ర భాను హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు.పోలీసులను ఫోన్ చేసాం మీ ఖాతా నెంబరు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంది పోలీస్ శాఖ పరంగా మీకు సహాయం చేస్తామని తెలిపిన అటువంటి వాటిని నమ్మవద్దని మీకు అందుబాటులో ఉన్న బ్యాంకు వెళ్లాలని తెలిపారు.పోలీస్ శాఖకు బ్యాంకు ఖాతాల వివరాలు అవసరం లేదని తెలిపారు.మీకు పదేపదే ఫోన్ చేసి విసిగిస్తే మీ అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలని తెలిపారు.మొబైల్ ఫోన్లకు అన్నోన్ నెంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇస్తామని నమ్మించడానికి చూసి మన దగ్గర అమౌంట్ లాక్కుంటారని, అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు.ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరస రఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు.

### గుట్కాలు, పాన్ మసాలాపై యువతకు అవగాహన

యువత ఇష్టానుసారంగా గుట్కా, పాన్ మసాలాకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు. గుట్కాల వల్ల నోటి క్యాన్సరు, పేరు క్యాన్సర్లు వచ్చి చాలా మంది దుర్మరణం అయిన సంఘటన చాలా ఉన్నాయి. యువత మంచి అలవాట్లకు బానిసలు కావాలి కానీ, మహమ్మారి గుట్కా పాన్ మసాలాకు అలవాట్లు అయి కుటుంబానికి దూరం కావద్దని వారు తెలి పారు. ఇప్పుడు కొత్తగా పాన్ మసా లాలలో గంజాయి, కోకైన్, ప్రభుత్వాన్ని నిషేధిత మత్తు పదార్థాలు గుట్కా పాన్ మసాలాల్లో కలిసి వస్తున్నాయి. వీటిపై యువత చాలా అవగాహన కలిగి ఉండాలని వారు తెలిపారు. మీ ఊరిలో ఒక నలుగురు బాగుపడి ఆ నలుగురు ఇంకో నలుగురిని బాగు చేసి అలా ఊరు మొత్తాన్ని బాగు చేసుకోవాలని తెలిపారు.

### గుడుంబా నిర్మూలనకు గ్రామస్తులు సహకరించాలి

పల్లె గాని పట్టణం గాని ఏ ప్రదేశమైనా మద్యానికి బానిసై అతి భయంకరమైన గుడుంబాను తాగి యువత నుంచి పెద్ద కారు వయసు వరకు ఈ గుడుంబాకు బానిసలై కుటుంబాలు రోడ్డున పడ్డ రోజులు చాలా ఉన్నాయి. గతంలో విచ్చలవిడిగా ఉన్న గుడుంబా ప్రస్తుత ప్రభుత్వాలు ఈ గుడుంబాయి నిషేధాలు పెట్టడం వల్ల చాలావరకు నియంత్రించగలిగామని, గ్రామస్తుల సహకారంతో కూడా ఈ నియంత్రణకు పాటుపడ్డామని తెలిపారు. అట్టి గుడుంబాకు యువత గాని పెద్ద కారు వయసు వాళ్ళు కానీ తండాలలో, పట్టణాలలో, మారుమూల గ్రామాలలో ఈ గుడుంబా కోరలను పునరుద్ధించుకోకుండా గ్రామస్తులు సహకరించి పోలీసులకు తెలిపే విధంగా ఉండాలని అలా అయితే ఈ గుడుంబాను శాశ్వతంగా నిర్మూలించగలిగే శక్తి మాకు కూడా ఉంటుందని తెలిపారు. గతంలో పల్లెల్లో పెళ్ళాల పుస్తెలతాడు. ఇంట్లోని రాతండి ఇత్తడి సామాలను అమ్ముకొని మరి తాగి కుటుంబాలను రోడ్డున పడేసి రోజులు చాలా ఉన్నాయని వారు గుర్తు చేశారు. ఇలా రోజు వారి దినచర్యగా తాగి ఏకంగా వారి జీవితానికి పులిస్టాప్ పెట్టడం జరిగిందని తెలిపారు.

### అర్ధరాత్రిలు తిరిగే యువతకు చెక్

మండలంలో రాత్రులు యువత ఇష్టం వచ్చినట్టుగా తిరగడం, మధ్యరాత్రుల్లో మద్యం సేవించి రోడ్లపై తిరిగి ఎలాంటి నేరాలు గాని దొంగతనాలు గాని చేసిన చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ కన్నతల్లిదండ్రులు మీ కన్నా బిడ్డలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని అలా శ్రద్ధ ఉంచడం వలన వారి భవిష్యత్తు బాగుంటుంది నేరాలలో ఎటువంటి పాత్ర పోషించకుండా ఉంటారు అని డీఎస్పీ చంద్రబాబు తెలిపారు.గంజాయి,మాదకద్రవ్యాలంపై టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని సిఐ బత్తుల సత్య నారాయణ అన్నారు.గ్రామాల్లో గంజాయి సాగుకు పాల్పడినా,రవాణా చేసినా ప్రభుత్వ సంక్షేమ పథకాలురద్ద వుతాయ న్నారు. మాద క ద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని వారు తెలిపారు.గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువ త డ్రగ్స్ కుఅ ల వాటుప డుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.యువత ఎక్కువమంది మత్తుపానీయా లకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు వదులుకుంటున్నారని, కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని సూచించారు. స్పెషల్ డాగ్స్ స్క్వాడ్ తో అనుమానం నోట్లు ప్రదేశాలను మొత్తాన్ని తనిఖీ నిర్వహించారు. గంజాయి రవాణా విక్రయాలు, గాంజాయిని వాడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, గంజాయితోపాటు, మత్తు కలిగించే కొన్ని గ్లాసులను అతికించే గమ్ము సైతం వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు సీఐ తెలిపారు. ఆన్లైన్ గేముల జోలికి వెళ్లొద్దు అని ఎస్ఐ ఆలకుంట రాజేందర్ అన్నారు. వారు మాట్లాడుతూ ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారు. రుణయాప్ లను ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. ఇలా యువత ప్రాణాలు తీసే స్థాయికి బెట్టింగ్ మహమ్మారి విస్తరించడం సర్వత్రా ఆందోళన కల్గిస్తోంది. తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టి ఈ యొక్క బెట్టింగ్లకు పాల్పడకుండా చూడాలని, అలాగే ఆన్లైన్ గేమ్లు ద్వారా రమ్మీ, లూడో, పబ్జి ఇలాంటి అనేక ఆన్లైన్ గేమ్లు ఫోన్లలో ఆడి లక్ష నుంచి కోట్ల వరకు పోగొట్టుకుంటున్నారు అని ఎస్సై తెలిపారు.కార్డెన్ అండ్ సెర్చ్ లో 43 ద్విచక్ర వాహనాలను, మూడు ఆటోలను పట్టుకున్నట్లు వారు పేర్కొన్నారు. వీటికి సంబంధించిన సరైన పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని లేనియెడల ఈ వాహనాలను సీజ్ చేయబడుతుందని వారు తెలిపారు. వాహనాలను కొందరు వ్యక్తులు దొంగతనంగా పట్టణాల నుంచి గాని వేరే రాష్ట్రాల నుంచి గాని తీసుకొచ్చి అమాయకమైన ప్రజలకు అమ్ముతుంటున్నారు. లేక వాటిని కుదవ పెడుతున్నారు వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని, సెకండ్ హ్యాండ్ వాహనాన్ని సరైన పత్రాలు ఉన్నాయా లేవని క్షుణ్ణంగా పరిశీలించి వాటిని కొనుగోలు చేయాలని వారి వద్ద నుంచి కొన్నట్టుగా అగ్రిమెంట్ రాయించుకోవాలని, త్వరగా నేమ్ ట్రాన్స్ఫర్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, బోడు ఎస్సై పి. శ్రీకాంత్, ఇల్లందు ఎస్సై సూర్య, కాచన పల్లి ఎస్ఐ నాగుల మీరా, ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్వర్ , కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి



**టేకులపల్లి,ఆగష్టు06,ప్రజాజ్యోతి:** ఆచార్య జయశంకర్ జయంతిని గోలియా తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు పాటుపడిన గొప్పవ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. ఆయన బతికి ఉన్న సమయంలో స్వరాష్ట్రం ఏర్పడక పోవడం దురదృష్టకరమన్నారు అని వారు అన్నారు.జయశంకర్ ఆశయాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెంది, ఆయన ఆశయాలు నెరవేరాయన్నారు. జయశంకర్ ఆశయాలను భావితరాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ లు భానోత్ లక్ష్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయోధ్య మృతికి సంతాపం తెలిపిన సిపిఐ శ్రేణులు



**ఇల్లందు, ఆగస్ట్ 6, ప్రజాజ్యోతి:** సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బుల్లోజు అయోధ్య బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయనకు ఇల్లందు సిపిఐ పార్టీ శ్రేణులు సంతాపం ప్రకటించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. సారయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ అలుపెరగని పోరాటం చేసిన యోధుడని, మణుగూరు ప్రాంతానికి ఉద్యమాలు చేసిన వ్యక్తి అని, పినపాక నియోజకవర్గం లో సిపిఐ పార్టీని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో అయోధ్య పాత్ర చిరస్మరణీయమన్నారు. పినపాక నియోజకవర్గ ప్రజల కోసం శ్రమించారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు. ఈ సంతా ప సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, పట్టణ, మండల కార్యదర్శులు బాసశ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు కమటం చంద్రకళ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరీష్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**చర్ల , ఆగష్టు 6(ప్రజా జ్యోతి :** చర్ల మండలంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆదేశానుసారం చర్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి కి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు స్వరాష్ట సాధన కోసం నిరంతరం పరితపించి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు అసమానతలను ఎత్తిచూపుతూ తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని అన్నారు.ఈ సందర్భంగా ఆ మహనీయుడి జయంతి కి ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ నాయకులు కాకి అనిల్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొంభత్తిని రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, తడికల బుల్లేబ్బాయి, మాజీ ఎంపీటీసీ కూంజా చంటి ,తడికల చంద్రశేఖర్ యన్నమూరి ,సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతి వేడుకలు



**ఇల్లందు, ఆగస్ట్ 6, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీబి క్యాంపు నిర్వహణ



**ఇల్లందు, ఆగస్ట్ 6, ప్రజాజ్యోతి:** రొంపేడు ప్రాథమిక వైద్యశాల పరిధిలోని హనుమంతులపాడు గ్రామంలో డాక్టర్. కవిత ఆధ్వర్యంలో బుధవారం టీబీ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీవీ లక్షణాలు ఉన్నవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందులు వాడే విధానం గురించి తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం స్పుటం పరీక్షకు నమూనాలు సేకరించి, ఎక్స్ రే సైతం తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంఎల్హెచ్ పి అనిత, హెచ్ఎస్ రాజు, ఏఎన్ యం జయ, ఉమేష్, కోటేశ్వరరావు, ఆశాలు పాల్గొన్నారు.

## దండకారణ్యంలో తూటాల మోత

- బీజాపూర్ లో ఎన్కౌంటర్
- ఒక మావోయిస్టు మృతి
- మృతిచెందిన పురుష మావోయిస్టు మృతదేహం స్వాధీనం
- ఆయుధాలు స్వాధీనం
- కొనసాగుతున్న కాల్పులు



**చర్ల , ఆగష్టు 6(ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలోని పశ్చిమ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే నిఘా వర్గాల సమాచారం ఆధారంగా, భద్రతా దళాల ఉమ్మడి బృందాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి.బుధవారం ఆపరేషన్ సందర్భంగా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రతా దళాలకు మావోయిస్టులకు మధ్య ఉదయం నుండి అడపాదడపా ఎదురు కాల్పులు జరిగాయి . ఇప్పటివరకు జరిగిన సెర్చ్ ఆపరేషన్లో, ఎన్కౌంటర్ సైట్ నుండి ఆయుధాలతో పాటు ఒక పురుష మావోయిస్టు మృతదేహాన్ని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. గంగలూరు ప్రాంతంలోని అడవుల్లో ఎన్కౌంటర్ జరుగుతుందని ఇంకా అడపాదడపా కాల్పులు కొనసాగుతున్నాయని వర్గాలు తెలిపాయి. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి సెర్చ్ ఆపరేషన్ను ముమ్మరం చేశాయి.

# రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం

- లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణి
- కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణి
- ముఖ్య అతిధిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ . తెల్లం వెంకటరావు



**చర్ల , ఆగష్టు 6(ప్రజా జ్యోతి ):** చర్ల మండలం లోని రైతు వేదిక భవనంలో బుధవారం జరిగిన రేషన్ కార్డుల పంపిణీ ,కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం లో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు పాల్గొన్నారు .రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న 734 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.కొత్త కార్డుల తో కలుపుకుని చర్ల మండల లో 13591 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు.42360 కుటుంబాలకు రెండు లక్షల 68 వేల 128 కీలోల బియ్యం సరఫరా జరుగుతుంది అని అన్నారు . ఈ సందర్భగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పధకం క్రింద పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళి చేసిన తల్లిదండ్రులు ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి పధకం ద్వారా చర్ల మండలం 18 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భగా తెల్లం వెంకట్రావు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేశారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డు లేని వారికి కొత్తగా రేషన్ కార్డులో పేర్లను చేర్చారు అని అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయనటువంటి గొప్ప సాహసోపేత నిర్ణయం రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారుడికి ఆరు కిలోల సన్న బియ్యం పథకం అమలుచేస్తున్నామని అన్నారు .ఈ సందర్భంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్ళడం కోసం వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలలకు లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్ధ సేవకుడు కామ్రేడ్ అయోధ్య

- అయోధ్య మరణం పార్టీకి తీరనిలోటు - సిపిఐ రామచందర్




**టేకులపల్లి,ఆగష్టు06,ప్రజాజ్యోతి:** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి. అయోధ్య మణుగూరు నుండి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో సూర్యపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు వారి మరణం పట్ల తీవ్ర దిబ్బంతిని వ్యక్తం చేసిన సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్ వారి మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు.పార్టీ నిర్మాణంలో రాష్ట్ర స్థాయిలో ఒకరైన అయోధ్య ఈరోజు మా మధ్య లేక పోవడం బాధాకరమని ఆయన విచారణ వ్యక్తం చేశారు.

## వీధి పంపులు మరమ్మత్తులు చేసి మంచినీరు అందించాలి

- సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలి
- ఆదర్శనగర్ కాలనీలో సమస్యలపై సిపిఎం సర్వే



**భద్రాచలం టౌన్, ఆగష్టు 6 (ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణం లోని ఆదర్శనగర్ కాలనీలో మంచినీటి వీధి పంపులను మరమ్మత్తులు చేసి నీరు అందించాలని, సిసి రోడ్లు,డ్రైన్లు నిర్మించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ లు డిమాండ్ చేశారు.పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శనగర్ కాలనీలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సర్వే సందర్భంగా కాలనీ ప్రజలు అనేక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఆదర్శనగర్ కాలనీలో సిసి రోడ్లు,డ్రైన్లు కోసం అనేకసార్లు కొలతల కొలుచుకొని వెళ్లిన అధికారులు నేటికి నిర్మాణం మాత్రం చేపట్టలేదని కాలనీవాసులు వాపోయారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగలు మాట్లాడుతూ ఆదర్శనగర్ కాలనీలో పనిచేయని మంచినీటి పంపులను వెంటనే మరమ్మత్తులు చేపట్టి నీళ్లు అందించాలని, చెడిపోయిన మంచినీటి చేతి పంపు రిపేరు చేయాలని, డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ నిధుల ద్వారా సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు. నాగమణి. కాటం ముత్తేశ్వరి. భోగ్గి భద్రమ్మ. దాబా. సత్యం మాదిలా సత్యం భట్టు కుమార్ తదితరులు పాల్గున్నారు

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**భద్రాచలం టౌన్, ఆగష్టు 6(ప్రజాజ్యోతి):** టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవోస్ భవన్ నందు ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధించుకున్నారని, అట్టి తెలంగాణకు దశ దిశ సూచించిన దిక్సూచి లాంటి మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని వారి సేవలు చిరస్మరణీయమని, ప్రతి తెలంగాణ పౌరుడు గుర్తుంచుకోదగిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు రాజేష్ అంజిబాబు ప్రమోద్ శ్రీనివాస్ హరీష్ పాషా పదికారు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## క్రాస్ రోడ్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**పినపాక, ఆగష్టు 06(ప్రజాజ్యోతి) :** పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ వర్త క సంఘం ఆధ్వ ర్యంలో ఇల్లు కూలి పోయిన పేదరా లకి ఆర్థిక సహా యం అందజేశా రు. వివరాల్లోకి వెళితే పినపాక మండల పరిధిలోని తెలగ బయ్యారం గ్రామానికి చెందిన కల్లాకుల లక్ష్మీకాంతమ్మ ఇల్లు ఇటీవల కూలి పోవడం జరిగిందని తెలుసుని అధ్యక్షులు గుండు సురేష్ ఆధ్వర్యంలో 3000 రూపాయ ల ఆర్థిక సహాయం అందజేశారు.వర్తక సంఘం ఆధ్వర్యంలో పేదల కు సేవ చే యడం గొప్ప విషయమని లక్ష్మీకాంతమ్మ తెలిపారు.ఈ కార్యక్ర మంలో వర్తక సంఘం సభ్యులు లక్ష్మణ్, కరుణాకర్, గీతా సాయి, డాక్టర్ రాం బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ చేసిన బిఐఈ డిప్యూటీ సెక్రటరీ



**భద్రాచలం,ఆగష్టు 6,ప్రజాజ్యోతి :** భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ను బి ఐ ఈ డిప్యూటీ సెక్రటరీ హేమచందర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు .ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో మాట్లాడుతూ కళాశాల అడ్మిషన్లను పెంచాలని , విద్యార్థులకు ఫిజిక్స్ వాలా క్లాసులు నిర్వహించాలని, కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలని , కళాశాలలో జాయిన్ అయినా ప్రతి విద్యార్థి కళాశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల సెల్ ఫోన్ నెంబర్లు కూడా సేకరించి, కళాశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలని , తరగతి గదులను, ప్రయోగశాలను సందర్శించి సంతృప్తిని వ్యక్తపరిచారు.త్వరలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ కమిటీ మీటింగ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి ,అధ్యాపకులు సంపత్ కుమార్ ,పద్మావతి ,స్వరూప ,మాన్ సింగ్ ,శ్రీనివాసరావు ,ఉమా లక్ష్మి ,హేమలత , లక్ష్మి ప్రసన్న ,సుష్మా ,సోమేశ్ ,జయ ప్రసాద్ ,బాలకృష్ణ,స్వప్న ,నాగకుమారి అధ్యాపకేతర సిబ్బంది గరుడాచలం ,రత్న ,సీత ,బాలసాయి ,వెంకట నారాయణ ,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు రాష్ట్ర మహాసభలు ఆహ్వాన సంఘం ఏర్పాటు

- ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు



**భద్రాచలం టౌన్, ఆగష్టు 6(ప్రజాజ్యోతి) :** సెప్టెంబర్ 23 24 తేదీల్లో భద్రాచలం పట్టణంలో సిఐటియు అనుబంధ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల జయప్రదం కోసం భద్రాచలంలోని వర్తక సంఘం భవన్ నందు ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశాన్ని నిర్వహించి మహాసభలు జయప్రదం కోసం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. సిఐటియు టౌన్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు మాట్లాడుతూ నిర్మాణరంగ కార్మికులు పోరాడి సాధించుకున్న 1996 నిర్మాణ రంగ కార్మికుల చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు.సంక్షేమబోర్డులకు మంగళం పాడెందుకే కేంద్ర బిజేపి ప్రభుత్వం లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, లేబర్ కోడ్ రద్దు కోసం జూలై 9 జరిగిన దేశ వ్యాప్త సమ్మె జయప్రదం అయిందని,సంక్షేమ బోర్డులో నిధులు కార్మికుల కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.సంక్షేమబోర్డు పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టే చర్యలను పోరాటాల ద్వారా అడ్డుకున్నామన్నారు. ఉమ్మడిరాష్ట్రం నుండి భవన నిర్మాణ కార్మికుల పోరాటలకు భద్రాచలం పట్టణం పునాదిగా నిలిచిందన్నారు.నిర్మాణరంగం కార్మికులు ఎదుర్కొంటున్నసమస్యలపైన,సంక్షేమ బోర్డు రక్షణ,సంక్షేమ బోర్డు ద్వారాకొత్తసంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తేజ రమేష్,జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి,శ్రామిక మహిళ కన్వీనర్ జి పద్మ, ఫెడరేషన్ బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఉప్పు తల నరసింహారావు, సిఐటియుజిల్లా నాయకులు నర్సరెడ్డి,గడ్డంస్వామి వెంకటరామారావు, బత్తుల వెంకటేశ్వర్లు తాళ్లూరి కృష్ణ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పట్టణ ప్రముఖులు,కార్మిక నాయకులతో ఆహ్వానసంఘం ఏర్పాటు

ఆహ్వాన సంఘం చైర్మన్ గా ఐటీసీ కాంట్రక్టర్ పాకాల దుర్గాప్రసాద్, వైస్ చైర్మన్ గా భగనాన్ స్వీట్స్ జియస్ శంకర్ రావు ,గౌరవ అధ్యక్షులుగా అనుగోజు నర్సింహా చారి ,అధ్యక్షులుగా గుమ్మడి నాగరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ గా యస్ జాకీర్ హుసేన్,ప్రధాన కార్యదర్శిగా యర్రం శెట్టి వెంకట రామారావు,కోశాధికారిగా యంబినర్సారెడ్డి అర్గనైజింగ్ సెక్రెటరీగా బండారు శరత్ బాబు, ఛీఫ్ ప్యాట్రన్స్ గా గుమ్మడి పుల్లయ్య,అమలాపురం శ్రీను,దీలీప్, Sk బాషా,రామ(రామ ఎలక్టికల్స్)బిలిపెల్లి రంగా రెడ్డి,యశోద నగేష్ ఎ.జె.రమేష్ ప్యాట్రన్స్ గా రాజబాబు,లంకశ్రీను,లక్ష్మణస్వామి,గడ్డం స్వామి సహా ఉపాధ్యకులు కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులుమొత్తం 100మంది తో ఆహ్వాన సంఘం ఏర్పాటైంది.

# చలో ఆదివాసి - చలో బోడు

- ఆగస్టు 9 వతేదీ బోడు గ్రామంలో ఆదివాసి భారీ ర్యాలీని జయప్రదం చేయండి
- ఆదివాసుల హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ కో- కన్వీనర్ కల్తీ సత్యనారాయణ పిలుపు



**టేకులపల్లి,ఆగష్టు 06, ప్రజాజ్యోతి:**చలో ఆదివాసి – చలో బోడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివాసుల హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ కో– కన్వీనర్ కల్తీ సత్యనారాయణ కోరారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసులు 70 సంవత్సరాల స్వతంత్ర భారత వనిలో మానుగడ కోసం అస్తృత్వం కోసం అల్లాడిపోతున్నారు. ఆదివాసులు ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాలలో 5 వెలు తెగలకు చెందిన 40 కోట్ల జనాభా నివసిస్తున్నారు. 6700 ల భాషలను మాట్లాడుతున్నారని తెలిపారు. మనదేశంలో 461 రకాల ఆదివాసి తెగల్లు 92 శాతం వరకు అటవీ ప్రాంతంలో నివసిస్తున్నారని పేర్కొన్నారు. 1982 సంవత్సరం ఆగస్టు 9న జెనీవాలో ఐక్యరాజ్యసమితి ఆదివాసి హక్కుల కోసం మానవ హక్కుల మేధావులతో అంతర్జాతీయ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 23, డిసెంబర్, 1994 సంవత్సరంలో 49/214 తీర్మానం ద్వారా ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీ అంతర్జాతీయ ఆదివాసుల దినంగా ప్రకటించిందన్నారు. ఆనాటి నుండి ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 9 ను ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుపై లంబాడి నాయకులు అనుషిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా మరల మాట్లాడితే లంబాడి నాయకులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. గుమ్మడి కాయ దొంగ ఎవరు అంటే ఉలిక్కి పడ్డట్లు, న్యాయ పరంగా సమీక్ష చేసి అసలు నిజం చెప్పమని తెల్లం వెంకట్రావు సుప్రీం కోర్టులో పిటిషన్ వేస్తే లంబాడాలు ఇంత ఉలిక్కి పాటు పడడం ఎందుకో అని, అంటే వారికి తెలుసు, న్యాయ పరంగా వారి ఎస్టి హోదాకు చట్ట బద్దత లేదని, నిజంగా వారికి చట్ట బద్ధతమైన ఎస్టి హోదా ఉంటే భయమెందుకని ప్రశ్నించారు. వారికి చట్ట బద్ధమైన ఎస్టి హోదా ఉంటే వారు కూడా సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు కదా అని, కానీ వారు సుప్రీం కోర్టుకు వెళ్ళరని, వారు డైరెక్ట్ గా సుప్రీం కోర్టుకు వెళ్ళే అవకాశం లేదన్నారు. ఎందుకంటే ఆదివాసులు సుప్రీం కోర్టుకు వెళ్లిన వెంటనే వారు కూడా మన కేసులో ఇంప్లీడ్ అవుతామంటే, అవసరం లేదని, ఆదివాసీలు ప్రభుత్వాన్ని అడుగుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వమే సమాధానం చెప్పాలని, లంబాడాల ఇంప్లీడ్ పిటిషన్ ను తిరస్కరించిందని తెలిపారు. బాధ్యత గల ప్రజాప్రతినిధిగా, ఆదివాసి జాతి శ్రేయస్సు కొరకు తెల్లం వెంకట్రావు ఈ సమస్యను సత్వరమే పరిష్కరించి న్యాయం చేయమని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరడం జరిగిందని కోరారు. ఒక విద్యావంతుడిగా, ఆదివాసి జాతి రిజర్వేషన్ తో ప్రజాప్రతినిధిగా ఎన్నికై, బాధ్యత గల ప్రజాప్రతినిధిగా ఆదివాసి జాతి కొరకు ఇంతవరకు ఎవ్వరు చెయ్యని సహసం తెల్లం వెంకట్రావు చేశారని, అలాంటి తెల్లంకు ఆదివాసి జాతి మొత్తం వెన్నంటి అండగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి నాయకులు కుంజ సురేష్, రాంప్రసాద్, నాగయ్య, సంతోష్, సూరయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**భద్రాచలం ,ఆగష్టు 6,ప్రజాజ్యోతి :** భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ తొలి మలి ఉద్యమాల్లో తనదైన పాత్ర పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని, నా చివరి శ్వాస తెలంగాణ రాష్ట్రంలో ఆగితే నాకెంతో సంతృప్తి అనేవారని అన్నారు . 2011 జూన్ 21న తెలంగాణ రాష్ట్రం సిద్ధించక ముందే జయశంకర్ సార్ తుది శ్వాస వినడం బాధాకరం అని తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాధనకై పోరాడిన మొదటి వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంపత్ కుమార్ ,పద్మావతి ,స్వరూప ,మాన్ సింగ్ ,శ్రీనివాసరావు ,ఉమా లక్ష్మి హేమలత ,లక్ష్మి ప్రసన్న ,సుష్మా ,సోమేశ్ ,జయప్రసాద్ ,బాలకృష్ణ,స్వప్న నాగకుమారి అధ్యాపకేతర సిబ్బంది గరుడాచలం ,రత్న ,సీత ,బాలసాయి వెంకట నారాయణ ,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్



**ఇల్లందు, ఆగస్ట్ 6, ప్రజాజ్యోతి:**సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో విధులకు గైర్హాజరవుతున్న కార్మికులకు బుధవారం యాజమాన్యం 1 జనవరి నుండి జూన్ 2025 వరకు 80 మస్టర్ల కంటే తక్కువ హాజరు ఉన్న 11 మంది ఉద్యోగులకు అధికారులు వైసిఓఏ క్లబ్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. గైర్హాజరుతో వేతనం నష్టపోవడమే గాక, ఉత్పత్తి లక్ష్యానికి ఆటంకం ఏర్పడుతుందని జీఎం వి.కృష్ణయ్య తెలిపారు. విదులు సక్రమంగా చేయకపోతే కలిగే అనర్థాలను వివరించారు. గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకుని, సలహాలు, సూచనలు చేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. విధులకు సక్రమంగా హాజరయ్యే ఉద్యోగులకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని జియం తెలిపారు. గతంలో మాదిరి కష్టమైన పనులు ప్రస్తుతం సింగరేణిలో లేవని, ప్రతి ఉద్యోగి హాజరు శాతాన్ని పెంచుకుని సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రతి ఉద్యోగి నెలలో 22 మస్టర్లు విధిగా పూర్తి చేయాలని జియం సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, డీజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజిఎం (ఇ అండ్ యం) సిహెచ్ క్రిష్టఫర్, డివైసియంఓ నరసింహ రావు, కెఓసి అడిషనల్ మేనేజర్ బ్రహ్మం, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్, సంక్షేమ అధికారులు, ఇతర ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**పినపాక, ఆగష్టు 06(ప్రజాజ్యోతి):**ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్ పిలుపునిచ్చారు.బుధవారం పినపాక మండలం విప్పల గుంపు గ్రామంలో ఆగస్టు 9వ తారీకు ఆదివాసీ దినోత్సవం జయప్రదం చేయవలసిందిగా ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జండా ఆవిష్కరణ చేశారు. ఆదివాసి దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జయప్రదం చేయాలని, భారీ ఎత్తున ఆదివాసులు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆదివాసుల సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆదివాసి దినోత్సవం జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహిద్దాం...

- ఆదివాసీ ఐక్యతే అభివృద్ధికి మార్గం



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 6,ప్రజా జ్యోతి:** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆగస్టు 9న అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని మండల ఆదివాసీ సంఘాల నాయకులు నిశ్చయించారు. ఈ మేరకు ఆదివాసి సంఘ అధ్యక్షుడు మడివి నాగేంద్రబాబు దొర మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో ఆదివాసీ జెండాను ఎగరేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఐక్యంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణ, ఆత్మగౌరవం కోసం ప్రతి గ్రామంలో ఉదయం 7 గంటలకు, పంచాయతీ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణ, ఉదయం 8 గంటలకు మండల కేంద్రంలో, 9 గంటలకు వివిధ ఆదివాసీ సంఘాల నాయకుల సమక్షంలో ముఖ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివాసీల ఐక్యత, సమన్వయంతో అభివృద్ధి సాధ్యమవుతుందని, అందరూ కలిసికట్టుగా నడవాలని మడివి నాగేంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కుంజా వెంకట్ దోర, సవలం కృష్ణా, కొండ్రు రత్నం బాబు, చింతం నరసింహారావు, వూకే రామకృష్ణ, సున్నం జయరాజు, మడివి రాజు, తాటి నాగరాజు, జవాజి భద్రం, సున్నం మురళీ, మడివి బొజ్జి తదితర నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాయ్స్ హాస్టల్లో జయశంకర్ జయంతి వేడుకలు



**టేకులపల్లి,ఆగష్టు06,ప్రజాజ్యోతి:** తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ రవీందర్ జయశంకర్ చిత్రపటమునకు నివాళులను అర్పించి,పువ్వులతో పూజించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేతగా,రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించి,నీళ్ళు నిధులు నియామకాల్లో తెలంగాణ నష్టపోయిందని పలు సమావేశాల్లో తన గొంతుక వినిపించిన తెలంగాణ ఉద్యమ మాస్టారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సారని అన్నారు. 1934, ఆగస్టు 6 న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామములో మహాలక్ష్మి,లక్ష్మీకాంతారావు దంపతులకు జయశంకర్ సార్ జన్మించారని అన్నారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం గల ఆయన తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారని, ఆయన మార్గదర్శనములో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడులు.. నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం



**టేకులపల్లి, ఆగష్టు06, ప్రజా జ్యోతి:** పేకాట స్థావరంపై దాడులు నిర్వహించిన పోలీసులు నగదు,సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.

ఎస్సై పి శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం సమయంలో లచ్చగూడెం గ్రామం ఊరు శివారులోని మామిడి తోట లో కొందరు వ్యక్తులు నగదుతో పేకాట ఆడుతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై పి. శ్రీకాంత్ పోలీసులు సిబ్బందితో దాడులు నిర్వహించగా లచ్చగూడెం గ్రామానికి చెందిన చీమల ప్రసాద్, దొడ్డ రాజేష్, కాలం భాను ప్రకాష్, దొడ్డ వసంతరావు, కిష్టారం గ్రామానికి చెందిన వేప హనుమంతరావులను పట్టుకోవడం జరిగింది. పాయం సత్యం, దొడ్డ ముక్తేష్,జబ్బ కళ్యాణ్ లు పరారీ లో ఉన్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వద్దనుండి 3200 నగదు, 5 సెల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి, 8 మంది పై కేసు నమోదు చేసినట్లు బోడు ఎస్సై పి. శ్రీకాంత్ తెలిపారు.

# ఇంటర్ లో మధ్యాహ్న భోజనం మిథ్యేనా?

(మొదటి పేజీ తరువాయి...)

ఆశలు అడియాశలయ్యాయి. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం సైతం జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు హామీలకు, ప్రకటనలకే పరిమితం చేసిందే తప్ప ఆచరణలోకి తేలేదు. ఫలితంగా సుదూర ప్రాంతాల ను ంచి వస్తున్న ఇంటర్ చదువుల కోసం జూనియర్ కళాశాలలకు వస్తున్న విద్యార్థులకు పాట్లు తప్పడం లేదు.

### జిల్లాలో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు

జిల్లాలో 23 మండలాలు ఉండగా 14 కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. సుజాతనగర్ ,జూలూరుపాడు ,చంద్రుగొండ ,దమ్మపేట లతో పాటు కొత్తగా ఏర్పడిన ఆళ్లపల్లి ,కరకగూడెం,లక్ష్మీ దేవిపల్లి ,చుంచుపల్లి మండలాల్లో నేటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కాలేదు. ఇక 14 ప్రభుత్వ జూనియ ర్ కళాశాలల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు 8779, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 8692 మంది కలిపి మొత్తం 17471 మం ది విద్యార్థులు ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారు. గతేడాదితో పోల్చి చూస్తే ప్రస్తుత విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు పెరిగాయి.

### దూర ప్రాంతాల వారికి ఇబ్బందులు

ప్రభుత్వ కళాశాలల్లో ఎక్కువగా పేద, మధ్య తరగతి,గిరిజన కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరంతా కళా శాలలకు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నవారే. ఉదయాన్నే బస్సును అందుకోవాలంటే పొద్దున్నే ఇంటిని బయల్దేరాల్సి ఉంటుంది. దీంతో ఉదయం ఇళ్లలో సరిగా తినకుండా కళాశాలకు వచ్చేస్తున్నారు. కొందరి ఇళ్లలో భోజనం తయారు కాక పోవడంతో మధ్యాహ్న భోజనం కూడా తెచ్చుకోవడంలేదు. ఆయా కళా శాలల్లోని కొద్దిమంది విద్యార్థులు తమ ఇళ్ల నుంచి మధ్యాహ్న భోజనం కోసం టిఫిన్ బాక్స్లను తెచ్చుకొంటున్నారు. దీంతో ఉదయం వచ్చిన ఇంటర్ విద్యార్థులు సాయంత్రం వరకు బయటకు వెళ్లకుండా తరగతులు వినాల్సివస్తోంది. అర్ధాకలితో తరగతులకు హాజరు అవుతూ చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారు. బిస్కెట్లు, పండ్లు,సమోసాలు తిని నీళ్లు తాగి కడుపు నింపుకొంటున్నారు.

### అమలైతే తగ్గనున్న డ్రాప్ ఔట్స్

ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు పరిస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలలకు హాజరయ్యే పరిస్థితులు నెలకొంటాయి. అంతేకాకుండా డ్రాపౌట్స్ తగ్గే పరిస్థితులుంటాయి. సాయంత్రం వరకు తరగతు లు కొనసాగించేందుకు వీలుంటుంది. ఉత్తీర్ణతా శాతం కూడా మెరుగు పడే అవకాశాలు అధికంగా ఉంటాయి.

### మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించాలి: సాయి వివేక్ ,విద్యార్థి



ప్రభుత్వం ఇది వరకు ప్రకటించినట్టుగానే జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే ప్రారంభించా లి . విద్యార్థులను ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి కాలయాపన విధానాలకు తావులేకుండా ప్రారంభించే చర్యలు చేపట్టాలి.

### హామీలకే పరిమితమైన ప్రభుత్వం:సంద్ర భూపేందర్ , యస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు



కాంగ్రెస్ సర్కారు విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోంది. విద్యాభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కేవలం ప్రకటనలకే పరిమితం చేస్తోంది. ప్రభుత్వం ఇకనైనా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి.అలాగే విద్యాశాఖ మంత్రిని నియమించాలి

### ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి:హాసావత్ వెంకటేశ్వర రావు , డీఐఈవో,భద్రాద్రి



జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వం అడిగి నివేదికలు ఇవ్వడం వరకే మా బాధ్యత. మధ్యాహ్నభోజన పథకం అమలైతే విద్యార్థులకు ప్రయోజనకరం.

## భద్రాద్రి రామయ్యకు పవిత్రధారణ

- రామయ్యకు అష్టోత్తర కలశ అభిషేకం





**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 6,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బుధవారం పవిత్రధారణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. రామయ్యకు నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా నిత్యకల్యాణ వేదిక వద్ద స్వామి వారికి 108 కలశాలతో వివిధ నదీ జలాలు, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అష్టోత్తర శత కలశ అభిషేకం నిర్వహించారు. తమిళనాడులోని శ్రీరంగం నుంచి వచ్చిన పవిత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనంతరం పవిత్రాలను ఆలయంలో మూలవరులకు, ఉత్సవమూర్తులకు, ఆళ్వార్లకు, రామాలయంలోని ఇతర దేవతామూర్తులకు ధరింపజేశారు. అభిషేకంలో స్వామి వారికి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. పవిత్రోత్సవాల్లో భాగంగా గురు, శుక్రవారాల్లో ప్రత్యేక హోమాలు, శనివారం పవిత్రోత్సవాలకు పూర్ణాహుతి నిర్వహించనున్నారు.

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ను కలిసిన భద్రాచలం సబ్ కలెక్టర్



**భద్రాచలం ,ఆగష్టు 6,ప్రజాజ్యోతి :** భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ను ఐటిడిఏ కార్యాలయంలోని పిఓ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నాడు ఐటీడీఏ కార్యాలయంలోని పి ఓ ఛాంబర్ లో పిఓను కలిసి గిరిజన గ్రామాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలుతీరును చర్చించి సబ్ కలెక్టర్కు పిఓ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఆదివాసి గిరిజనులు యొక్క భూ సమస్యలు మరియు వారి పంట పొలాలకు రెవెన్యూ సమస్యలు, కోర్టు కేసులు త్వరితగతిన పరిష్కరించి గిరిజనులకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని ఐటిడిఏ పిఓ సబ్ కలెక్టర్ కు సూచించారు

# ములకలపల్లి మండలం మంగపేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు







**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 6, ప్రజా జ్యోతి:** ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు , గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నగుడ్లను , ఇతర ఆహార పదార్థం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ కింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు , పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థుల పుస్తక పఠనం , చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదుల్లో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని , వారి చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు , పెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు,ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో చుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడి టీచర్ సుజాత , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాయుద్ధ నౌక 'గద్దర్' కు తెలంగాణ ప్రజా ఫ్రంట్ నివాళి



**టేకులపల్లి,ఆగష్టు06,ప్రజాజ్యోతి:** జననాట్యమండలి వ్యవస్థాపకుడు, ప్రజాస్వా మిక ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షాపరుడు ప్రజాయుద్ధ నౌక గద్దరు కు తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పక్షాన ఘనంగా నివాళులు అర్పించారు. టీపిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామటెంకి అశోక్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో – కన్వీనర్ మెంతెన సంజీవరావు పాల్గొని మాట్లాడుతూ ప్రజానాక యుద్ధ కామ్రేడ్ గద్దర్ విప్లవోద్యమ మొదటి తరానికి చెందిన వ్యక్తిగా, ఆనాటి విప్లవోద్యమం జననాట్యమండలి (జేఎన్ఎం)ని గద్దర్ నాయకత్వంలో ఏర్పాటు చేసి తన మిత్ర బృందమైన అమరులు దయన్న,డప్పు రమేష్ , సంజీవ్ తదితరులతో జతకట్టి ఆట పాట మాట ద్వారా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల తో పాటు, మహారాష్ట్ర,చత్తీస్గఢ్,జార్ఖండ్ ఒరిస్సా తదితర అనేక ప్రాంతాలలో జననాట్యమండలి ద్వారా అనేక కళారూపాలు ప్రదర్శించి ప్రజల్ని చైతన్యవంతం చేసి విప్లవోద్యమాలవైపు చూసేలా చేశారు.కారంచేడు చుండూరు తదితర ప్రాంతాలలో అగ్రవర్ణాల చేతిలో అత్యంత కిరాతకంగా అత్యాగావించబడిన దళితుల పక్షాన పోరాడి నిలిచి అనేక కళారూపాలు ప్రదర్శించి అగ్రకుల భూస్వాముల గుండెల్లో వణుకు పుట్టించిన సందర్భాలు అనేకం అన్నారు. అదేవిధంగా నాటి పీపుల్స్ వార్ పార్టీ–ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చలలో కామ్రేడ్ గద్దర్ పాత్ర మరువలేనిది. తదనంతరం తొలి మలి దశ ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో గద్దర్ కీలక భూమిక పోషించారు. తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు లో క్రియాశీల పాత్ర పోషించారు. దీని వెలుగులోనే ఏర్పడిన "తెలంగాణ ప్రజా ఫ్రంట్"(టీపీఎఫ్) కు మొదటి అధ్యక్షుడిగా బాధ్యతలను భుజానెత్తుకొని గోదావరి నది పరివాహక ప్రాంతాలైన ఆదిలాబాద్ నుండి భద్రాచలం వరకు పాదయాత్ర విజయవంతంగా నిర్వహించి తన ఆట పాట మాటల ద్వారా ఉద్యమాన్ని ఉధృతలూగించాడు. " గంగమ్మ గంగమ్మ కోలు ఘనమైన గంగా కోలు అంటూ గోదారమ్మపై," సిరిమల్లె చెట్టు కింద లచ్చుమమ్మో లచ్చుమమ్మ నువ్వు చిన్నబోయి కూర్చున్నావెందుకమ్మో ఎందుకమ్మా, "నన్ను కన్న తల్లులారా తెలుగు తల్లి బిడ్డలారా నీ ప్రాదాలకు వందనాలు ", ముఖ్యంగా "బండెనక బండి గట్టి 16 బండ్లు గట్టి ఏ బండిలో పోతావు కొడకో నైజాము సర్కరోడా నీ గోరి కడతాం కొడకో నైజాము సర్కరోడా.. అంటూ ప్రజల్ని చైతన్యవంతం చేసేవాడు. ఈ ప్రయాణంలో అమరుడు కామ్రేడ్ గద్దర్ పై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కక్షపూరితంగా కాల్పులు జరపగా తను చనిపోయేంతవరకు తన శరీరంలో ఉన్న ఆతూటా వళ్ళనే చివరకు అకాల మరణం చెందడం చాలా విషాదకరం అని అన్నారు. ఇలా అమరుడు కామ్రేడ్ గద్దర్ ఎన్నో ఒడిదుడుకలను, ఎత్తుపల్లాలను అధిగమిస్తూ విప్లవోద్యమంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అభిమానులను సంపాధించుకున్న అరుదైన వ్యక్తులలో కామ్రేడ్ గద్దర్ ఒకరుగా నిలుస్తారు. ప్రజా కలలు ,ప్రజా పోరాటాలు, విప్లవోద్యమాలు ఉన్నంతకాలం కామ్రేడ్ గద్దర్ అమరుడిగా, చిరస్థాయిగా నిలిచే ఉంటారని మెంతెన సంజీవరావు స్పష్టం చేశారు. కామ్రేడ్ గద్దర్ కు తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కమిటీ పక్షాన హృదయపూర్వకం గా ఉద్యమాభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ (టీపీఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామటెంకి అశోక్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు దుర్గారావు వీరభద్రం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్,టీపీఎఫ్ నాయకులు బానోత్ లక్పతి, బొమ్మెర లాలయ్య, పోతురాజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం



**భద్రాచలం టౌన్, ఆగష్టు 6(ప్రజాజ్యోతి ):** భద్రాచలం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు రోటేరియన్ వి. వరలక్ష్మి , కార్యదర్శి రోటేరియన్ సిఏ బాల శ్రీకృష్ణ మహేంద్ర కోశాధికారి రోటేరియన్ హరి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో 141 బి ఎన్, సి ఆర్ పి యఫ్ 2 కమాండెంట్ ప్రీతమ్ , ఏటపాక పోలీస్ సిఐ ఎం.కె. రాజు , ఎస్ఐ అప్పలరాజు తో కలిసి ఏటపాక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పర్యావరణ రక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 270 మొక్కలు నాట్టారు. ఈ కార్యక్రమాన్ని పోలీస్ స్టేషన్, సి ఆర్ పి యఫ్ ప్రాంగణంలో నిర్వహించడం వలన నాటిన మొక్కలకు రక్షణ అందించబడుతుందని అధికారులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమానికి సహాయ సహకారం ఇచ్చిన డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ కి భద్రాచలం రోటరీ క్లబ్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం ప్రోగ్రాం చైర్మన్ రోటేరియన్ ఎల్. వెంకటేశ్వరలూ , రోటరీ అసిస్టెంట్ గవర్నర్ రోటేరియన్ శ్రీమహా లక్ష్మి ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ రోటేరియన్ దారా బాలాజీ , ప్రెసిడెంట్ ఎలక్ట్ రోటేరియన్ అజీమ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ రోటేరియన్ యశోదా రాంబాబు , రోటేరియన్ అజయ్ కుమార్ , రోటేరియన్ జకరయ్య , రోటేరియన్ మొహమ్మద్ రఫీ రోటేరియన్ ప్రభాకర్ గుప్తా , రోటేరియన్ వసంతరావు , రోటేరియన్ చైతన్య, క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు



**బూర్గంపహాడ్,ఆగస్టు6(ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో శరత్ మాక్స్ విజన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఎంపీడీ వో జమలారెడ్డి సందర్శించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో జమలారెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత పేదలకు మానవ తా దృక్పథంతో కంటి శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. అంతేకాకుండా మాక్స్ విజన్ వారు ఫ్యామిలీ కంటి వైద్య కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో బాలయ్య,సారపాక ఈవో మహేష్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు.

# గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం



**టేకులపల్లి, ఆగష్టు 06,ప్రజాజ్యోతి:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు,జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ టేకులపల్లి మండల కన్వీనర్ భూక్యా రవి రాథోడ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కొత్త తండా గ్రామంలో పంచాయతీ బూత్ సంఖ్య 167,168, 169,170 గల ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మోడీ ప్రభుత్వం యొక్క పాత్ర గురించి ప్రజలకు తెలియజేశారు. అన్నదాతలకు, యువతకు, ఆడ పిల్లలకు బీజేపీ అండగా ఉంటుందని చెప్పారు. ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల నాయకులు జర్పలా ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అసౌకర్యాలకు అడ్డాగా ఎస్సీ ఎస్టీ హాస్టళ్లు

- చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్న పినపాక బాలుర ఎస్సీ,ఎస్టి విద్యార్థులు
- బాత్రూంలో గుట్కా ప్యాకెట్లతో దర్శనమిస్తున్నాయి
- పారిశుద్ధ్యం లోపంతో పినపాక హాస్టల్
- పట్టించుకోని జిల్లా షెడ్యూల్డ్,ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న వార్డెన్లు
- హాస్టల్ నేమ్ బోర్డు కూడా సరిగా లేదు



**పినపాక, ఆగష్టు 06(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు అసౌర్యాలకు నిలయంగా మారాయి. పలు హాస్టళ్లు అద్దె భవనంలో, ఇరుకు గదుల్లో నిర్వహిస్తుండగా మరికొన్ని సొంత భవనాలు ఉన్నప్పటికీ నిర్వహణ లోపంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

**ఎక్కడి సమస్యలు అక్కడే..**

నిర్వహణలోపంతో వార్డెన్లు, ఉన్నతాధికారులు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు అసౌర్యాలకు నిలయంగా మారాయి. పలు హాస్టళ్లు అద్దె భవనంలో, ఇరుకు గదుల్లో నిర్వహిస్తుండగా మరికొన్ని సొంత భవనాలు ఉన్నప్పటికీ నిర్వహణ లోపంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల వార్డెన్ల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వార్డెన్లు తమ సొంత పనులకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల హాస్టళ్లలో సకాలం లో సౌకర్యాలు కూడా ఉండటం లేదని పినపాక మండల హాస్టళ్ల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. ఇందుకు వార్డెన్ నిర్లక్ష్యమే కారణమని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లోనూ బయట తిరుగుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని, విద్యార్థులను క్రమశిక్షణగా ఉంచడంలో వార్డెన్లు, సిబ్బంది విఫలమవడమే ఇందుకు కారణమని తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థులకు వారు ఉంటున్న గదులు, వాడుతున్న మరుగుదొడ్ల వినియోగంపై కనీస అవగాహన కల్పించే వారు కరువయ్యారు. పలు హాస్టళ్లలో ఇప్పటి వరకు బెడ్‌షీట్స్, పుస్తకాలు, దుస్తులు అందలేదు అపరిశుభ్రంగా ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది విషజ్వరాల బారిన పడే అవకాశం ఉంది . భోజనం కూడా నాణ్యతగా అందడం లేద ని ఆయా వసతి గృహాల విద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ సంఘాల నాయకులు కోరుతున్నారు.

**సమస్యల వలయంలో ఎస్సీ హాస్టళ్లు**

మండల కేంద్రాల్లోని ఎస్సీ బాలుర వసతి గృహంలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. కొన్నాళ్లుగా విద్యార్థులు లేక మూతపడిన ఈ రెండు హాస్టళ్లను ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి తిరిగి ప్రారంభించింది. పినపాక హాస్టల్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. హాస్టల్ భవనం పెచ్చులూడి కింద పడుతున్నాయి. దీనికితోడు డైనింగ్ హాల్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఆరుబయటే భోజనం చేయాల్సిన దుస్థితి నెలకొంది. వంటలు చేసేందుకు వంట గది సరిగా లేదు హాస్టల్‌లో మాత్రం గదుల తలుపులు, కిటికీలు పాడైనప్పటికీ మరమ్మతులు చేయించడం లేదు. అరకొర వసతుల మధ్య పినపాక , వసతి గృహాల్లో విద్యార్థులు కాలంవెళ్లదీస్తున్నారు.

**హాస్టళ్లలో పారిశుధ్య లోపం**

పినపాక , లోని ఎస్సీ, ఎస్టి హాస్టళ్లలో పారిశుధ్యం లోపించింది. విద్యార్థులు భోజనం చేసిన అనంతరం మిగులు ఆహార పదార్థాలను బకీట్లలో నింపి ఉంచడంలో ఈగలు, దోమలకు నిలయంగా మారింది. గుంతల్లో వర్షపు నీరు నిలువడంతో దోమలు వృద్ధి చెంది విద్యార్థులకు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఎస్టీ సెల్ఫ్ మేనేజ్మెంట్ కాలేజీ విద్యార్థులు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ఉంటూ హాస్టల్ పేరును భ్రష్టు పట్టిస్తున్నారు మందుకు బానిసలుగా మారి, సిగరెట్లు,గుట్కాలు, అంబార్లు,తింటున్నారు, అయినా హాస్టల్ వార్డెన్లు విద్యార్థులను ఎందుకు గాలికి వదిలేసారని ఆరోపణలు, వస్తున్నాయి, పేపర్లో వార్త ప్రచురుతమైన, పట్టించుకోని హాస్టల్ వార్డెన్లు,జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారులు పట్టించుకోక పోవడంపై, అనుమానాలు వెలువెత్తుతున్నాయి,

# యువకులకు స్ఫూర్తినిచ్చి, ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్ : ప్రాజెక్టు అధికారి బి. రాహుల్





**భద్రాచలం ,ఆగష్టు 6,ప్రజాజ్యోతి** :తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులకు స్ఫూర్తినిచ్చి, ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రధాత , తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. కృషి, పట్టుదల, ధైర్యంతో ముందడుగు వేస్తే ఎంతటి కష్టమైన కార్యాన్నైనా సులభంగా సాధించవచ్చని ఆయన చెప్పారు.

బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ సార్ 91వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, 1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో జయశంకర్ జన్మించారని తెలిపారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధిలో వెనుకబడిపోతున్నారని ఆవేదన చెంది, 1969 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని, ప్రజలకు, యువకులకు మనోధైర్యాన్ని నింపి 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడటానికి కృషి చేశారని అన్నారు. జయశంకర్ చేసిన కృషి ఫలితంగానే ఆయన పేరు మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాను మరియు హనుమకొండలో ఒక పార్కును ఏర్పాటు చేశారని చెప్పారు.

ఆచార్య జయశంకర్ సార్ ను ఆదర్శంగా తీసుకొని, తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు చేస్తున్న మనం ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా పట్టుదలతో పని చేయాలని రాహుల్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు సేవ చేసి, వారికి అందవలసిన స్వయం ఉపాధి పథకాల గురించి వివరించి, మంచి మనసుతో పని చేస్తే ప్రజలు సంతోషిస్తారని, మిమ్మల్ని కొనియాడతారని అన్నారు. పనిచేయాలనే తపన ప్రతి ఉద్యోగికి ఉండాలని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత ఎక్కువగా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతాననే లక్ష్యంతో విధులు నిర్వహించాలని పి.ఓ. సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి.డి. ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఇ.ఇ. ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, డి.టి.ఆర్.ఓ.ఎఫ్.ఆర్. లక్ష్మీ నారాయణ, ఏ.సి.ఎం.ఓ. రమేష్, ఏ.డి. అగ్రికల్చర్/ఎస్.ఓ. భాస్కరన్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డి.ఎస్.ఓ. ప్రభాకర్ రావు, జె.డి.ఎం. హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించాలి :ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం ,ఆగష్టు 6,ప్రజాజ్యోతి** :గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల కళాశాల, పాఠశాలలు, ఈ ఎం ఆర్ ఎస్, డిగ్రీ, ఎస్ ఓ ఈ, సి ఓ ఈ కళాశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సరఫరా చేస్తున్న అల్పాహారం భోజనాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్ లు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గురుకులం ఆధ్వర్యంలో నడపబడుతున్న ఇన్స్టిట్యూషన్ల ప్రిన్సిపాల్ లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లో విద్యార్థులకు సరఫరా చేసే ఆహారం విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని, మన ఇన్స్టిట్యూషన్లలో చదివే గిరిజన విద్యార్థులు చాలా బీదవారని, తల్లిదండ్రులను వదిలేసి మిమ్మల్ని తల్లిదండ్రులుగా భావించి వారి భవిష్యత్తు అంతా మీ మీదనే వదిలేసి చదువుకుంటున్నారని అటువంటి విద్యార్థుల ఆహార పానీయాలు, ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఎవరైనా విద్యార్థినీ విద్యార్థులు అస్వస్థతకు గురి అయితే మీ ఆధీనంలో ఉన్న ఏఎన్ఎం తో చికిత్సలు చేయించి మూడు రోజులు దాటింది అంటే మాత్రం వెంటనే మీ దగ్గరలో ఉన్న పి హెచ్ సి కి తీసుకొని పోయి వైద్య పరీక్షలు చేయించాలని, ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున పిల్లల ఆరోగ్య విషయంలో మరియు ఇన్స్టిట్యూషన్లలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు విషపూరితమైన కీటకాలు సంచరిస్తూ ఉంటాయని, అందుకు పరిసరాలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అవసరమైతే ప్రిన్సిపాల్ వార్డెన్ మరియు సిబ్బంది క్వార్టర్స్ లో ఉండే ఫ్యామిలీస్ పిల్లలందరూ కలిసి ఒక శ్రమదానం రూపంలో పనులు చేసుకుంటే పరిసరాలు అన్ని శుభ్రంగా ఉంటాయని అన్నారు. ప్రత్యేకించి పిల్లలతో మాత్రం పనులు చేయించకూడదని అన్నారు. కొన్ని ఇన్స్టిట్యూషన్లలో సిబ్బంది ఆధిపత్యం కోసం ఇటువంటి పరిణామాలు జరుగుతున్నట్లు నా దృష్టికి వచ్చిందని, ఎవరిని ఉపేక్షించమని పిల్లల చదువు విషయంలో మాత్రం అందరూ సమానంగా పని చేయాలని అన్నారు. ఇన్స్టిట్యూషన్లో ఇటువంటి పరిణామాలు జరగడం వలన పిల్లల యొక్క చదువు సక్రమంగా జరగదని అన్నారు. ఏదైనా ఇన్స్టిట్యూషన్లో మెనూ ప్రకారం పిల్లలకు సమయానుకూలంగా ఆహారం వడ్డించకపోతే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇనిస్టేషన్లో ప్రిన్సిపాల్ ప్రత్యేక బాధ్యత వహించాలని, వార్డెన్ సిబ్బంది అందరూ ఐకమత్యంగా ఉండి పిల్లలకు వడ్డించే ఆహారంలో అల్పాహారం నుంచి మొదలుకొని మధ్యాహ్నం భోజనం రాత్రి డిన్నర్ వరకు ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున నియమించి పిల్లలకు వడ్డించే ఆహారాన్ని ముందుగా వారు తిన్న తర్వాత సర్టిఫై చేసిన 15 నిమిషాలకి పిల్లలకు పెట్టాలని, అయినా పిల్లలు అస్వస్థతకు గురి అయినట్టు నా దృష్టికి వస్తే సర్టిఫై చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని అన్నారు. ప్రతిరోజు వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి,వంట పాత్రలు,వంటగది, డైనింగ్ హాల్ శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఏజెన్సీల ద్వారా సరఫరా చేసే కూరగాయలు మరియు జిసిసి ద్వారా సరఫరా చేసే బియ్యం పప్పులు, ఉప్పులు, పల్లి పట్టి నాణ్యతగా ఉన్నవి తీసుకోవాలని, నాసిరాంకంగా ఉన్నట్టు తెలిస్తే వెంటనే ఆర్సిఓకి తెలియజేయాలని అన్నారు. ఇనిస్టిషన్లో మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే తప్పకుండా చేయిస్తామని, కొన్ని ఇన్స్టిట్యూషన్లలో మంచినీటి సమస్య మరియు కోతుల బెడద ఉన్నట్టు తెలిసిందని, గ్రామపంచాయతీ వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేలా చూస్తానని అన్నారు. ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ ఉపాధ్యాయులు సిబ్బంది మరియు ఏఎన్ఎంతో సహా అందరూ స్థానికంగా ఉండాలని అన్నారు. గత సంవత్సరం ఆశ్రమ పాఠశాలల కంటే గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాలు చాలా నిరాశ కలిగించాయని ఈ సంవత్సరం అలా జరగకుండా పదో తరగతి సబ్జెక్టులో వెనుకపడ్డ పిల్లలను ప్రత్యేకంగా తరగతులు నిర్వహించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నైట్ స్టడీస్ తప్పనిసరిగా జరగాలని, గత సంవత్సరం కెరీర్ గైడెన్స్ పై పిల్లలకు వివిధ శాఖల అధికారులతో అవగాహన కల్పించడం జరిగిందని, చాలావరకు పిల్లలు అవగాహన పెంచుకున్నారని, సంవత్సరం 8, 9, 10వ తరగతి పిల్లలకు నెలకి రెండవ శుక్రవారం మరియు నాలుగో శుక్రవారం తప్పనిసరిగా ఏదో ఒక శాఖ నుండి ఒక అధికారిని పిలిపించి వారికి అవగాహన కల్పించాలని అన్నారు.